**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,

తేది : 19 అక్టోబరు, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : విజయనగరం మహారాజా కాలేజీని రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుతూ...**

**ఆర్యా!**

విజయనగరం మహా రాజా కళాశాల 1879లో ప్రారంభించారు.స్వాతంత్ర్యానంతరం ఎయిడెడ్ కాలేజీగా పనిచేస్తున్నది. ఇపుడు దానిని అన్-ఎయిడెడ్‌గా మార్చి స్వాధీనం చేసుకోవాలని మాన్సాస్ యాజమాన్యం సిద్ధమయ్యింది. 4000 మంది విద్యార్థులు చదువుతున్నారు. అధ్యాపక,అద్యాపకేతర సిబ్బంది 200 మంది పని చేస్తున్నారు.ఈ విద్యా సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరం, ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు రద్దు చేసారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండానే అడ్మిషన్లు మాన్సాస్ రద్దు చేసింది గనుక ప్రభుత్వం వెంటనే అడ్మిషన్లు జరపాలని ఆదేశించాలి. ఈ ఏడాది అడ్మిషన్లు నిలిపి వేయడం వలన వచ్చే ఏడాది ఇంటర్ రెండో సంవత్సరం, డిగ్రీ రెండో సంవత్సరం విద్యార్థులు వుండరు. ఆపై సంవత్సరం డిగ్రీ మూడో సంవత్సరం విద్యార్థులు వుండరు. ఫలితంగా మహారాజా కళాశాలకు అంతం పలకమే. ఈ ఏడాది కాలేజీలో చేరాలనుకుంటున్న విద్యార్థులను ప్రైవేట్ కాలేజీలకు పంపేయడమే. 60 ఏళ్లు పైన ప్రజాధనంతో బిల్డింగులు, ఇతర సదుపాయాలు సమకూర్చిన సంస్థను స్వంతం చేసుకునేందుకు యాజమాన్యం సిద్ధమయ్యింది.ఈ ఏడాది కాలేజీలో చేరాలనుకున్న విద్యార్థులను ప్రైవేట్ కాలేజీలకు పంపడమే కదా! ఎయిడెడ్ కాలేజీ ఉన్నందునే దీర్ఘకాలం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విజయనగరంలో ఏర్పాటు చేయలేదు. ఇపుడు కాలేజీని లేపేయడం ప్రజలను మోసం చేయడంగా భావించాల్సి ఉంటుంది. జమీందారీలు రద్దైనా విద్యా సంస్థల నిర్వహణ కోసం వేల ఎకరాల భూమిని మాన్సాస్ ట్రస్టు క్రింద ఉంచుకున్నారు. గనుక రాష్ట్ర ప్రభుత్వం మహారాజా కాలేజీని స్వాధీనం చేసుకోవాలి. ఈ సంవత్సరం ఇంటర్, డిగ్రీ అడ్మిషన్లు చేయాలి. అధ్యాపక, అద్యాపకేతర సిబ్బందిని రెగ్యులర్ చేయాలి. ఎంతో వెనుకబడిన విజయగరం జిల్లా ప్రజల విద్యాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు చాలా అవసరం. ప్రభుత్వం దీన్ని గుర్తించి మహారాజా కాలేజీని స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

**అభివందనములతో...**

(పెనుమల్లి మధు)
సిపిఐ(యం)